


# ఫారిన్ వెళ్ళాల(న)ండీ

## - వసుంధర



***మనం ఎంత ఆధునికమైనా, చరిత్రకున్న విలువ మరువలేనిది. అలానే ఈ రోజుల్లో ఎప్పుడు కావాలంటే అప్పుడు ఎక్కడికైనా వెళ్ళగలిగే సౌకర్యాలు( డబ్బులుంటే చాలు) ఉన్నాయి కానీ కొన్ని దశాబ్దాల క్రిందట (1970 దశకం ప్రారంభంలో) ఇలాంటి ప్రయాణాల వెనుకనున్న సాధకబాధకాలు తెలుసుకోవడం ఇప్పటికీ ఆసక్తికరంగా ఉంటుంది. -సం.***

*(గత సంచిక తరువాయి)*

1974–75 వాతావరణంలో అప్పటి పశ్చిమజర్మనీ దేశం ఈ రచనలోని సన్నివేశాలకు వేదిక. ఆ సన్నివేశాలను వివరించినది – అప్పటి వాతావరణంలో సంప్రదాయబద్ధంగా పెరిగి, ఆధునికతని అవగాహన చేసుకుంటున్న ఓ మధ్యతరగతి భారతీయుడు. వృత్తిరీత్యా సైంటిస్టు.

అప్పటికి ఇండియాలో టివిలు కొన్ని మహానగరాలకే పరిమితం. టెలిఫోన్లు వ్యాపారస్థులకీ, భాగ్యవంతులకీ, ఉన్నతోద్యోగులకే అందుబాటు. కంప్యూటర్లది పాశ్చాత్యదేశాల్లోనూ పెద్ద గదిని కేటాయించాల్సినంత పరిమాణం. మొబైల్సు, ఇంటర్నెట్ వగైరాలు వాడుకలోకొస్తాయన్న ఊహ కూడా లేదు.

ఇండియాలో ఇప్పుడు గ్రామాలకున్న సదుపాయాలు, అప్పుడు మహానగరాలకే లేవు. ఆ నేపథ్యాన్ని స్మరించి – రచయితతోపాటు పాఠకులూ 1974లో పయనించి – చదవడం మొదలెడితే – ఈ రచనలోని చాలా విశేషాలు మరింత రసానుభూతినిస్తాయి. ఐతే 2016–17లోనూ – 'మనం ఎక్కణ్ణించి ఎక్కడికొచ్చాం? ఎక్కడికి పోతున్నాం?' అనే భావనను కలిగించి ఆలోచింపజెయ్యగలిగితే, ఈ రచన సార్థకమౌతుంది.

అంశాల పరంగా ఇది రెండు భాగాల రచన. మొదటిది ల్యానబర్గులో 'పీజీ టు కేజీ' గత మాసంలో ముగిసింది. ఇప్పుడు రెండవది 'బెర్లిన్ ద్వీపే డాయిచ్ ఖండే'లో తొలివిడతగా 'ఫన్ నేనొక్కడినే'. ఇందులో అంశాల్ని జరిగిన వరుస క్రమంలో కాక – పాఠకులకు అనువుగా ఉండేందుకు ఉపశీర్షికల్లో వివరించడం జరిగింది.

రసానుభూతితోపాటు, ప్రయోజనాత్మకమూ కావాలన్న మా తపన అక్షరరూపం దాల్చడానికి స్ఫూర్తినిచ్చిన కౌముదికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుకుంటూ, రచనలోకి అడుగెడుతున్నాం.

# రెండవ భాగం: బెర్లిన్ ద్వీపే డొయిచ్ ఖండే

## చివరి విడత: మలి సందడి (12)

## ( షాపులు పిలుస్తున్నాయి బెర్లిన్‌లో నేను, నా కుటుంబం)

**పరిశుభ్రత** అంటే అది మామూలు పరిశుభ్రత కాదు.

వాహనాలు లేనప్పుడు నడిరోడ్డు కూడా భోజనాల గది అంత శుభ్రంగా ఉండేది. ఆ రోడ్డు మధ్యలో బాసింపట్టేసుకుని కూర్చుని ముందో అరిటాకు వేసుకుని భోంచేయొచ్చు అనిపించేలా ఉండేది.

బుధ, శనివారాల్లో మా ఇంటిముందు ఏర్పడే సంతలు కూడా ఆ పరిశుభ్రతకి ఆటంకం కలిగించేవి కాదు.

ఆ సంతకు కూరలు, పళ్లు, పప్పుదినుసులు వగైరా వంటకి అవసరమైన పదార్థాలు పలెటూళ్లనుండి వచ్చేవి.

గ్రామస్థులు వాటిని కేరవాన్లలో తీసుకొచ్చేవారు.

ఆ కేరవాన్లు కదిలే ఇళ్లలాంటివి. స్నానం, వంట, పడకతో సహా అన్నింటికీ సదుపాయాలుంటాయి వాటిలో.

సరుకులు అమ్ముడుపోయేక గ్రామస్థులు కాసేపు సిటీలో సరదాగా గడిపి తిరిగి స్వగ్రామం చేరుకుంటారు.

ఈ సంతల్లో లభించే సరుకులు షాపుల్లో పొట్లాల్లో కట్టిన సరుకుల్లా కాక తాజాగా ఉంటాయి. ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చులు తక్కువ కాబట్టి – చౌకగా కూడా ఉంటాయి. ఇంకా షాపుల్లో దొరకని మసాలా దినుసులు కూడా ఇక్కడ దొరికేవి.

అందుకని ఈ సంతలు జనంతో బాగా రద్దీగా ఉండేవి.

జర్మనీలో మిర్చి వాడేవారు బాగా తక్కువ. అక్కడుండే భారతీయుల్లో కూడా ఉత్తరాదివారికి మిర్చి అట్టే అవసరపడదు. దక్షిణాది వారిలోనూ తెలుగువారు – వారిలోనూ కొన్ని జిల్లాలవారు మాత్రమే మిర్చికోసం తాపత్రయపడతారు. మరేమో షాపుల్లో ఎక్కువగా సిమ్లా మిర్చి దొరికేది. దాన్ని జర్మన్లో పాప్రికా అంటారు. అందులో కారముండదు సరికదా, రుచికి మామూలు కూరగాయలా ఉంటుంది. ఐనా దాన్నే మిర్చికి ప్రత్యామ్నాయంగా వాడాల్సొచ్చేది. సంతల్లో అయితే మన మిర్చికి కాస్త దగ్గర్లో ఉండే 'పెప్పరోని' దొరికేది. మేము ఒకోసారి కేవలం పెప్పరోని కోసమే సంతకు వెళ్లేవాళ్లం.

మన కూరలు చాలావరకూ దొరికేవి. వంకాయల్ని ఔబర్‌గిన్నెన్ అనేవారు, బంగాళాదుంపల్ని కార్టోఫెల్న్ అనేవారు.

షాపుల్లో ఐతే కిలోకి ఒక మార్కుకి కాస్త అటూ ఇటూలో ఉండే బంగాళా దుంపలు – ఈ సంతలో 69 ఫెన్నిగ్సుకే దొరికేవి.

మేము బంగాళాదుంపలు ఎప్పుడూ ఒకతనివద్దే కొనేవాళ్లం. కారణం అతడికి ఓ చేయి లేదు.

తన మొండిచేతికి పొడవాటి పార ఒకటి కట్టి దానితో దుంపలు తూకమేసేవాడు. ఒంటిచేత్తో బస్తా విప్పి దుంపలు గుడారంలో పోసేవాడు.

అతడెంత చురుగ్గా ఉండేవాడంటే – ఒక చెయ్యి మొండిదన్న భావనే కలిగేది కాదు.

బాబు అతడి చేతినే కన్నార్పకుండా ఆశ్చర్యంగా చూసేవాడు.

అంగవైకల్యానికి కృంగిపోకుండా అదొక అత్యంత సాధారణ విషయమైనట్లు ప్రవర్తిస్తూ హుషారైన మామూలు మనుషుల్లాగే తనూ హుషారుగా ఉండే అతడి వ్యక్తిత్వం ఆదర్శమని మేము పిల్లలకి చెప్పేవాళ్లం.

అతణ్ణి ప్రత్యేకంగానూ, జాలిగానూ చూడకూడదని వాళ్లకి మరీ మరీ చెప్పేవాళ్లం.

ఐతే – మొండిచేతికి పార కట్టి మామూలు చెయ్యిలాగే అవలీలగా ఉపయోగించే అతగాడు కనబడగానే బాబు మాత్రం కన్నార్పడం మర్చిపోయేవాడు.

అంతమంది జనమున్నా, అమ్మేవన్నీ కూరగాయలూ ఆ తరహావీ ఐనా – సంత శుభ్రతకు మారుపేరులా ఉండేది.

జరుగుతున్నప్పుడు ఎంత శుభ్రంగా ఉండేదో, అంతా కాళీ చేసి వెళ్ళిపోయేక కూడా ఆ ప్రదేశం అంత శుభ్రంగానూ ఉండేది.

ఇది మనం భారతీయులం గమనించి, అనుసరించాల్సిన – గొప్ప విశేషమని మేము అనుకునేవాళ్ళం.

బయట తిరిగేటప్పుడు బాబుకి మరో ఇబ్బంది ఉండేది.

ఇండియాలో బయట బళ్ల దగ్గర బజ్జీలో, పానీపూరీలో తినడం అలవాటు. లేదా హొటలుకెళ్లి ఇడ్లీలో, దోశలో తినేవాళ్లం. ఇక్కడా అలాంటివి తినాలనుండేది వాడికి.

బయట ఎక్కువగా వుర్‌స్‌ట్ బళ్లుండేవి. అది మాంసమని చెప్పేక దానివైపు చూడ్డం మానేసేడు వాడు. ఐతే పలుచోట్ల పోమెస్ ఫ్రైట్స్ అమ్మే బళ్లు ఉండేవి. వాటిని ఫ్రెంచి ఫ్రైస్ అంటారని అప్పట్లో తెలియక – బంగాళా దుంపల వేపుడు అనేవాళ్లం మేము. అప్పటికప్పుడు మెషీన్లో బంగాళా దుంపల్ని సన్నని పొడవాటి ముక్కల్లా తరిగి, మరుగుతున్న నూనెలో వేయించి, ఓ పొట్లంలో పెట్టి ఇచ్చేవారు. నంజుకుందుకు సెన్ఫ్ సాసె (పసుపుపచ్చని ఆవపిండి) ఇచ్చేవారు. శ్రీమతికీ, పిల్లలకీ కూడా ఆ వేపుడు చాలా నచ్చేది. కానీ గుప్పెడు వేపుడు ముక్కల ఖరీదు ఒక మార్కు. 70 ఫెన్నిగ్సుకి కిలో బంగాళాదుంపలు వస్తున్నప్పుడు – కాసిని వేపుడు ముక్కలకి ఒక మార్కు ఏమిటని శ్రీమతి – అవి కొనడానికి ఒప్పుకునేది కాదు.

ప్రతి పైసకీ విలువున్న రోజులవి. జర్మనీలో ఉండగా మేము రెండు మూడుసార్లకు మించి వాటిని కొనలేదు.

కొన్ని హొటళ్లముందు బయట షామియానాలు వేసి ఫలహారాలు, పానీయాలు అందించేవారు. అవి మేము తినేవీ, తాగేవీ కాదు. పాపకి ఆ విషయం తెలిసేది కానీ, బాబుకి అర్థమయ్యేది కాదు. అక్కడికెళ్లి దోశ తిందామని ఏడ్చేవాడు. దొరకవంటే దు;ఖమొచ్చేసేది వాడికి. వాడి దృష్టి మళ్లించడానికి నేను ఇండియాకి వెళ్లేక హొటల్లో పెసరట్, దోశ తినడం గురించి ఊరించే మాటలు చెప్పేవాణ్ణి. అది వాడి మనసుకి హత్తుకుపోవడంకోసం వరసకట్టి పాటలా పాడేవాణ్ణి. ఆ పాట వాడికి ఎంత నచ్చేదంటే – కాసేపటికే వాడూ నాతో గళం కలిపేవాడు. తర్వాత పాప కూడా మాతో కలిసేది. హాయిగా పాడుకుంటూ ఇల్లు చేరేవాళ్లం.

నాకు టేపు రికార్డరు మీద మహా మోజు. శ్రీమతి వచ్చేలోగానే ఒక కాసెట్ టేపు రికార్డరు, స్పూల్ టైపు స్టీరియో టేపు రికార్డరు – రెండూ గ్రుండిగ్ కంపెనీవే కొని ఉంచాను. వాళ్లు వచ్చీరాగానే వాళ్ల గొంతులు వాళ్లకి వినిపించడం ఆదో థ్రిల్.

మావాళ్లు వచ్చినప్పుడు కొన్నాళ్లు వాడుకోమని ఓంప్రకాష్ నాకో కెమేరా ఇచ్చాడు. అది కోనికా కంపెనీది. ఫొటోలు తియ్యడానికి మన నైపుణ్యంతో నిమిత్తం లేని ఆటోమేటిక్ లైటింగ్, ఫోకస్ ఏర్పాట్లు ఉన్నాయి. అందులో ఫొటోలు తీస్తే చాలా బాగా వచ్చాయి.

''ఇన్ని కొన్నారు. ఇలాంటి కెమేరా ఒకటి మనకీ ఎందుకు కొనలేదు?'' అంది శ్రీమతి.

ఐతే నేను కొనకపోవడానికో కారణముంది.

నాతో జర్మనీ వచ్చిన ఇండియన్సులో నటరాజన్‌కి ఫొటోగ్రఫీ మీద మహా ఆసక్తి. ఆతగాడు ఇండియానుంచి ఖరీదైన కెమేరా ఒకటి తెచ్చుకున్నాడు. దానికి స్పేర్సు కొనాలని అనేవాడు. ఆటోమేటిక్ కెమేరాల గురించి ఎవరైనా అన్నప్పుడు – ''కొంటే మాన్యువల్ టైపే కొనాలి. ఆటోమేటిక్ కెమేరాల ఫొటోల క్వాలిటీ అంతంతమాత్రం'' అనేవాడు. ఫొటోలకి సంబంధించి నాకేం తెలియదు కాబట్టి ఆ మాటలు బాగా వంటబట్టించుకున్నాను.

బెర్లిన్ వచ్చేక కిర్షనర్ ఐతే, ''ఫొటో తియ్యడం ఓ కళ. ఆ కళమీద ఆసక్తి ఉన్నవాళ్లకే స్వంత కెమేరా ఉండాలి. ఎలాగో అలా ఏదో ఒక ఫొటో తీసుకుని దాచుకోవాలనుకునేవాళ్లు ఎవరిచేతనైనా తీయించుకోవడమో, కెమేరా ఎరువు తెచ్చుకోవడమో చెయ్యాలి'' అనేవాడు.

ఇండియాలో మాకో డబ్బా కెమేరా ఉండేది. దాంతో తీసిన ఫొటోల్లో మనుషులు గుర్తు తెలిస్తే చాలు – మహా సంబరపడిపోయేవాళ్లం. స్వంతంగా కెమేరా కొనుక్కోవడం ఆ రోజుల్లో ఇండియాలో ఎంత పెద్ద లగ్జరీ అంటే – ఆర్థికంగా నాకంటే రెండు మెట్లు పైనే ఉన్న నా కొలీగ్సులో కొందరు – వాళ్ల అవసరానికి నా డబ్బా కెమేరాని ఎరువు తీసుకునేవారు.

ఆ పరిస్థితుల్లోంచి వచ్చి ఇక్కడ పడ్డాను. ఇక్కడ ప్రతివారి చేతిలోనూ కెమేరాయే.

మంచి ఫొటోగ్రాఫర్‌గా కిర్షనర్‌కి మంచి పేరుంది. అందువల్ల అతడి మాటలకి కొంచెం విలువిచ్చి – ఫొటోగ్రఫీని కళగా అభ్యసించాలనే అనుకున్నాను. కానీ నాకందుకు తీరుబడి దొరకడం లేదు.

ఫొటోగ్రఫీ గురించి కొంత అవగాహన వచ్చేక నా అభిరుచుల మేరకు కెమేరాను ఎంపిక చేసుకుని కొనుక్కోవాలనుకోవడం వల్ల – ఆ కొనుగోలుని వాయిదా వేస్తూ వచ్చాను.

''ఇక్కడ ఇంచుమించు ప్రతి రోజూ ఏదో కొత్త విశేషం ఎదురౌతోంది. అవన్నీ ఫొటోలు తీసుకుంటే మనకి రికార్డుంటుంది. ఎవరిదో కెమేరా ఎన్నాళ్లుంచుకుంటాం. మనకంటూ ఏదో ఒక కెమేరా ఉండాలి. డబ్బా కెమేరా ఫొటోలకే తృప్తి చెందినవాళ్లం. జర్మనీలో కొన్న ఫారిన్ కెమేరా ఏదైనా మన ప్రాణాలకి గొప్పే కదా!'' అంది శ్రీమతి.

ఆమె సౌమ్యంగా అంది కానీ – ''మన మొహాలకి ఫొటోలు ముఖ్యం కానీ, ఫొటోగ్రఫీ కళ కాదు'' అన్న ధ్వని ఉంది.

దాంతో కెమేరా కొనుగోలు మరి వాయిదా వెయ్యకూడదనిపించి ఓంప్రకాష్‌ని సలహా అడుగుతానన్నాను.

''అన్నింటికీ అతన్నే అడగాలా! మీరూ ఇక్కడ చాలా నెలలుగా ఉంటున్నారు. షాపులకి వెడితే ఎవర్నీ అడగక్కర్లేకుండా షో కేసుల్లో పరిచేసి ఉంటాయి కెమేరాలు. వాటి వివరాలు అక్కడే వ్రాసి ఉంటాయి. మనక్కావలసింది మనం కొనుక్కోలేమా?'' అంది శ్రీమతి.

అలాగందని కొన్ని షాపులు తిరిగి కెమేరాలు చూశాం కానీ – డిస్‌ప్లేలో ఇచ్చిన వివరాలు అర్థం చేసుకుందుకు మా పరిజ్ఞానం సరిపోలేదు. అక్కడే తచ్చాడుతూ ఒకటికి రెండుసార్లు మాలో మేము చర్చించుకుంటుంటే బిట్టేషోన్లు వచ్చేసేవారు. వాళ్లకి మా ఆంచనాలు చెప్పడానికి సరిపడ భాషాజ్ఞానం మాకు లేదు.

''ఇలాంటి విషయాల్లో ఓంప్రకాష్ సర్వజ్ఞుడు. మెహర్బానీకి పోవద్దు. అతడి సలహా తీసుకుందాం'' అన్నాను శ్రీమతితో.

''ఇందులో మెహర్బానీ ఏముంది? చిన్న కెమేరా మనంతట మనం కొనుక్కోలేమా అని అలా అన్నాను కానీ, అతడి సలహా మనకి నిషిద్ధమేం కాదు. ఇప్పటికే చాలా విషయాల్లో అతడి సలహాలు మనకి పనికొచ్చాయి. వాటికి ఇది ఇంకొకటి అనుకుందాం'' అంది శ్రీమతి.

గొప్పవాళ్లకి అలంకారం కావచ్చు. పేదవాళ్ల పెదవికి చేటు కావచ్చు. కానీ పేదా గొప్పా తేడా లేకుండా ప్రతి మనిషిలోనూ అహం ఉంటుంది. మనిషి జీవితం సుకరం కాకుండా పోవడానికి దాని ప్రయత్నం అది చేస్తూనే ఉంటుంది. దాన్నించి బయటపడ్డాన్నే వివేకం అంటారు.

నేను వివేకం పాటించి ఓంప్రకాష్‌ని కెమేరా కొనుగోలు గురించి సలహా అడిగాను.

అతగాడు వెంటనే, ''జర్మనీలో కెమేరాల ధర చాలా ఎక్కువ. హాంగ్‌కాంగ్‌నుంచి తెప్పించుకుంటే బాగా చౌక పడుతుంది. నా దగ్గర టిఎం చాన్ కేటలాగ్ ఒకటుంది. అదిస్తాను. అందులో ప్రతి వస్తువు వివరాలూ మనలాంటి మామూలు వాళ్లకి అర్థమయ్యేలా ఉంటాయి. నీకు నచ్చింది ఎంచుకో. ఆర్డరిచ్చేద్దాం'' అన్నాడు.

అతగాడిచ్చిన కేటలాగ్ చూసి నేనూ, శ్రీమతీ కూడా వెర్రెత్తిపోయాం. అందులో మాకు తెలియని వస్తువులు చాలా ఉన్నాయి. ఒక పేజీ చూస్తే రెండో పేజికి వెళ్లడం కష్టమయ్యేది.

అలా ఒకటి రెండు రోజులు గడిచేక, ''ఈ కేటలాగ్ మీద మనమేదో పరీక్ష వ్రాయబోతున్నట్లుంది మన ధోరణి. ముందు మన దృష్టిని కెమేరాలమీద సారిద్దాం'' అన్నాను.

ఇద్దరం కెమేరాల వివరాలు చూసి – మాకు అర్థమైన మేరకి మినోల్టా కెమేరా ఒకటి ఎంపిక చేసి తెగ మురిసిపోయాం. అది జర్మనీలో ఆరొందల మార్కులుంటే, హాంగ్‌కాంగ్‌లో మూడొందల మార్కుల లోపే పడుతోంది.

''మనకి డబ్బులు కలిసొచ్చాయి కాబట్టి – ఆటోమేటిక్ వాచీలు కూడా కొనుక్కుందామండీ'' అంది శ్రీమతి.

రోజుకి ఇరవైనాలుగు గంటలుంటే – నిద్రకో 7-8 గంటలు మినహాయించి – మిగతా సమయాన్ని నిముషాలతో సహా పనులకు కేటాయించే తత్వం చిన్నప్పట్నించీ నాకు అలవడింది. చేతికి గడియారం లేకపోయినా, మనసులో టైము అంచనా వేసుకుని మధ్యమధ్య ఏ గోడ గడియారాన్నో చూసుకుంటూ మసలడంతో – నాకు టైమ్ సెన్స్ బాగా అలవడింది. అప్పట్లో రేడియో సిలోన్‌లో వచ్చే వివిధ కార్యక్రమాలు ఒక్కటి కూడా మిస్సవకుండా వినడం అలాగే సాధ్యపడేది. ప్రతి బుధవారం ఎనిమిది గంటలకి వచ్చే బినాకా (తర్వాత సిబాకా అయింది) గీత్‌మాలా కార్యక్రమం విని పాటల రాంక్స్ పుస్తకంలో వ్రాసుకునేవాణ్ణి. దశాబ్దాల తరబడి ఆ వివరాలు ఒక్కసారి కూడా మిస్ కాలేదంటే అందుకు టైమ్ సెన్సే కారణం.

నాదంటూ సంపాదన వచ్చేక కేవలం నాకోసమని నేను చేసిన మొదటి పెద్ద పర్చేజ్ రిస్ట్‌వాచ్.

ఆ వాచికి 24 గంటలకోసారి కీ ఇస్తుండాలి. లేకపోతే ఆగిపోతుంది. కీ అవసరం లేకుండా ఎప్పటికీ ఆగిపోకుండా పనిచేసే ఆటోమేటిక్ వాచీలుండేవి కానీ, వాటి ఖరీదు మామూలు వాచీల ఖరీదుకి రెట్టింపుండేవి. అదీకాక ఆటోమేటిక్ వాచీలని ఫేవర్లుబా, సీకో వంటి పెద్ద కంపెనీలు మాత్రమే తయారు చేసేవి. ఆ బ్రాండువి మామూలు వాచీలే చాలా ఖరీదు.

ఆటోమేటిక్ వాచీ కొనుక్కోవాలన్నది అప్పట్లో నా కల. సమయపాలనలో, ఇతర వ్యాపకాల్లో శ్రీమతి నాకు సరిజోడు కావడంవల్ల తనకీ ఆటోమేటిక్ వాచీమీద మనసుండేది. జర్మనీ అవకాశం రాగానే – అక్కడ కొనుక్కోవాల్సిన వాటిలో ఈ ఆటోమేటిక్ వాచీలనీ అనుకున్నాం. కానీ ఎందుకో ఆ ఆలోచన తాత్కాలికంగా మరుగున పడింది.

షాపులు తిరుగుతున్నప్పుడు చాలాచోట్ల వాచీలు చూశాం. అక్కడ కీ అవసరం లేకుండా తిరిగే క్వార్ట్‌జ్ వాచీలు కొత్తగా వస్తున్నాయి. ఐతే అవి బ్యాటరీతో పని చేస్తాయి. నేననుకున్న ఆటోమేటిక్ వాచీలకు బ్యాటరీ అవసరం లేదు. బ్యాటరీ అదో అదనపు ఖర్చు, దండుగ అనుకుని క్వార్ట్‌జ్ వాచీల జోలికి వెళ్లలేదు. అది అప్పట్లో చాలామంది ఆలోచనావిధానం.

చాన్ కేటలాగులో ఇద్దరం చెరో వాచీ ఎంపిక చేసుకున్నాం. జర్మనీ ధరలతో పోల్చితే అవి కారుచౌక.

మా ఎంపిక అయ్యేక ఓంప్రకాష్‌కి చెప్పాను. అతగాడు వాచీల ఎంపికని తెగ మెచ్చుకుని, ''కెమేరా మినోల్టా ఎందుకు ఎంపిక చేశావ్? నా కెమేరా కోనికా వాడుతున్నావ్ కదా! అది నీకు నచ్చలేదా?'' అన్నాడు.

''నువ్వు నాకది రికమెండ్ చెయ్యకపోతే, నీకూ అది అంతగా నచ్చలేదేమో అనుకున్నాను'' అన్నాను.

''నేను చెప్పడమెందుకూ, కేటలాగ్ చూసి నువ్వే గ్రహిస్తావనుకున్నాను'' అంటూ తను కేటలాగ్ చూసి ఏయే కారణాలవల్ల కోనికాని ఎంపిక చేశాడో వివరించాడు. అప్పుడతడు నా మిత్రుడిలా కాక కోనికాకు సేల్స్ రిప్రజెంటేటివ్‌లా ధ్వనించాడు.

ఐదు నిముషాల్లో నా మొగ్గు పూర్తిగా కోనికావైపు మళ్లింది. ఆ సమయంలో మా పక్కనే ఉన్న గోపాలకృష్ణన్ కూడా తనూ వెంటనే ఓ కోనికా కెమేరాకు ఆర్డరిస్తానన్నాడు.

వెంటనే కొటేషన్‌కోసం వ్రాశాం. రెండు కోనికా కెమెరాలకి కలిపి ఆర్డరిద్దామనుకున్నాం కానీ ఆర్డరు కొటేషన్ ప్రకారమే ఇవ్వాలిట. గోపాలకృష్ణన్‌కి వేరే, మాకు వేరే కొటేషన్లు వచ్చాయి. అందుకని మా ఆర్డర్లు వేరయ్యాయి.

చాన్ కంపెనీ మార్కులు తీసుకోదు. డాలర్లలో ఇవ్వాలి. కాబట్టి ఎక్స్‌చేంజిలో 384 మార్కుల్ని డాలర్లలోకి మార్చి డ్రాఫ్ట్ తీసి చాన్‌కి ఆర్డరు పంపాను.

డబ్బు మన చెయ్యి దాటిపోయింది. డబ్బు తీసుకున్నాక ఆ కంపెనీ కిమ్మనకుండా ఊరుకుంటే ఏంచెయ్యాలో తెలియదు. డబ్బు పంపిన రోజు మార్చి 17. ఆ రోజు మనసులో మొదలైన అనుమానం ఏప్రిల్ మాసం వచ్చేసరికి క్రమంగా పెనుభూతమైంది. కానీ ఏప్రిల్ 3న ట్సోల్ ఆమ్ట్ (కస్టమ్స్ ఆఫీస్) నుంచి – హాంగ్‌కాంగ్‌నుంచి పార్సెల్ ఒకటి వచ్చిందనీ, తీసుకెళ్లమనీ ఉత్తరమొకటి వచ్చింది. ఇక మాకు చెప్పలేనంత ఆనందం, థ్రిల్. వెంటనే వెళ్లాలనుకున్నాం కానీ, వాళ్లు మాతోపాటు కంపెనీ ఇచ్చిన బిల్లు కూడా తీసుకు రావాలన్నారు. కానీ బిల్లు మాకింకా పోస్టులో రాలేదు.

ఇవన్నీ కొత్త, వింత అనుభవాలు. వెంటనే వెళ్లి పార్సెల్ తెచ్చుకోవాలని తహతహగా ఉంది. అందుకని – నేను కస్టమ్స్ ఆఫీసుకి ఫోన్ చేసి పరిస్థితి చెప్పాను. వాళ్లు బిల్లు అక్కర్లేదనీ, కొటేషన్ ఉన్నా చాలనీ అనడంతో ఉత్సాహం పట్టలేకపోయాం.

సకుటుంబంగా కస్టమ్స్ ఆఫీసుకి వెళ్లాం కానీ – అక్కడ వాళ్లు మాచేత ఇంపోర్ట్ డ్యూటీగా 73 మార్కులు కట్టించుకోవడం ఉసూరుమనిపించింది. అప్పటికప్పుడు లెక్కలు వేసి, ఆ కొనుగోలులో ఇంకా లాభమే తప్ప నష్టం లేదని గ్రహించి సరిపెట్టుకున్నాం.

ఇంటికెళ్లేదాకా ఉండబట్టలేక చాలా అవస్థపడ్డాం.

ఇంట్లో పార్సెల్ విప్పి – ముందు కెమేరాను తీసాం. అప్పటికే అలవాటైన కెమేరా కాబట్టి – క్షణాలమీద చెక్ చెయ్యగలిగాం.

అప్పుడు వాచీలు తీశాం. నా వాచీలో ప్రత్యేకత లేదు కానీ, శ్రీమతి వాచీ మాత్రం బంగారు పూత ఉన్న గొలుసుతో చక్కని ఆభరణంలా ఎంతో బాగుంది.

వెంటనే వాచి బిళ్లకి పక్కనున్న కీ బటన్ సాయంతో – తేదీ, టైం అడ్జస్టు చేసి చేతికి పెట్టుకున్నాను.

‘‘నాకు టైం ముఖ్యంకాదు. వాళ్లు ప్యాకింగ్‌లో ఏ టైముంచారో అదే ఉండనివ్వండి’’ అంటూ తనూ చేతికి వాచీ పెట్టుకుంది శ్రీమతి.

కాసేపయ్యేక చూస్తే – నా వాచీ మామూలుగానే తిరుగుతోంది కానీ, శ్రీమతి వాచీ ఇలా తిరిగి అలా ఆగిపోతోంది. కాసేపు తంటాలు పడ్డాక శ్రీమతి వాచీ ముళ్లు ఆగకుండా తిరగడానికి ఓ ఉపాయం కనిపెట్టింది. వాచి బిళ్లని మణికట్టుమీద – సరిగ్గా నాడి కొట్టుకునే చోట ఉంచితే ముళ్లు తిరుగుతున్నాయి.

ఆమె ఎంతో అబ్బురపడి, ‘‘వీళ్ల టెక్నాలజీ అడ్వాన్స్‌మెంట్ చూడండి. నాడి స్పందనలకు మాత్రమే వాచీ ఆటోమేటిక్‌గా పని చేస్తోంది. కొంచెం పక్కకు కదిలినా సరే, ఆగిపోతోంది’’ అంది.

అది విని నేను కంగారు పడ్డాను, ‘‘చేతికి పెట్టుకునే వాచిని అంత కరెక్టుగా నాడిమీద ఎలా పెట్టగలం? పెట్టినా పక్కకి కదలకుండా ఎలా ఆపగలం? చీటికీ మాటికీ వాచి ఆగిపోతుంటే అదుండీ ప్రయోజనమేమిటి?’’ అన్నాను.

‘‘చెప్పానుగా, నాకు టైం ముఖ్యంకాదని! ఐనా టైముదేముందీ, పక్కనుంటే మీరు చెబుతారు.మీరు లేనప్పుడు వాచీ ఉన్నవాళ్లని ఎవర్నడిగినా చెబుతారు? ఈ వాచీ చూడండి, బ్రేస్‌లెట్‌కంటే బాగుంది. నాడి తగిలినప్పుడల్లా బాగానే తిరుగుతోంది కదా! కొన్నాళ్లు ప్రాక్టీస్ చేస్తే – అది ఎప్పుడూ నాడిమీదనే ఉండేలా చూడ్డం కష్టమేం కాదు’’ అంది శ్రీమతి.

వాచి ఆగకుండా దానంతటదే తిరగాలంటే – మణికట్టుమీద నాడికి తగిలేలా పెట్టుకుని, అటూ ఇటూ కదలిపోకుండా జాగ్రత్తగా ఉండేలా ప్రాక్టీస్ చెయ్యాలంటే – అది టెక్నాలజీ అడ్వాన్స్‌మెంట్ కాదనీ, ఇందులో ఏదో తిరకాసుందనీ నాకు అనిపించింది. అలా

అనుకుందుకు నా కారణం నాకుంది. మరి నా వాచీ మణికట్టు నాడికి తగలకపోయినా ఆగకుండా నడుస్తోంది. శ్రీమతి ఊహ నిజమైతే – నా వాచీకి టెక్నాలజీ అడ్వాన్సుమెంట్ లేదనే కదా! అది నేనొప్పుకోను.

ఆ మాటే అంటే, ''మగాళ్ల నాడి కాస్త లావయుంటుంది. వాచీ ఎక్కడ పెట్టినా పని చేస్తుంది. అదీకాక మీకు తెలియకుండానే సులువు పట్టేశారని కూడా నా అనుమానం. నాకూ ఇప్పుడిప్పుడే సులువు తెలుస్తోంది. మొదటిసారి రెండు నిముషాలు తిరిగింది. రెండోసారి నాలుగు నిముషాలు తిరిగింది. మూడోసారి పది నిముషాలు తిరిగింది. ఓసారి కరెక్ట్ టైం పెట్టివ్వండి. ఈసారి కనీసం అరగంటదాకా ఆగదని నా నమ్మకం'' అంది శ్రీమతి.

ఈ లాజిక్ నాకు అందలేదు. కానీ ఏం జరుగుతుందోనన్న కుతూహలంతో – ఆమె వాచీ తీసుకున్నాను. కీ బటన్‌తో తేదీ, టైము అడ్జస్టు చేసి అలవాటు ప్రకారం పక్కనున్న బటన్ వెనక్కి నొక్కి – శ్రీమతికి ఇచ్చాను.

తర్వాత మా పనుల్లో మేం పడిపోయాం. సుమారు గంట గడిచేక శ్రీమతి నన్ను టైమెంతయిందని అడిగింది. చెప్పగానే తన వాచీ చూసుకుని, ''అరే, నా టైమూ అంతే అయింది. అంటే గంటయినా వాచీ ఆగలేదు. అంటే నాకు సులువు తెలిసిపోయింది'' అంది ఉత్సాహంగా.

సాంద్రతను కనిపెట్టిన ఆర్కిమెడీస్, 'యురేకా'లా ధ్వనించాయా మాటలు.

ఒక గంటేమిటి – మరో గంట గడిచినా ఆ వాచీ అలా ఆగకుండా తిరుగుతూనే ఉంది. చేతినుంచి తీసినా కూడా తిరుగుతూనే ఉంది.

''మీ చేతిలో ఏదో మంత్రముందండీ – మీరు మీ వాచీకి టైం పెట్టుకున్నారు. అది ఆగకుండా తిరిగింది. నా వాచీకి టైం పెట్టారు. అదీ ఆగకుండా తిరుగుతోంది'' అని శ్రీమతి నామీద పొగడ్తల వర్షం కురిపించింది.

అప్పుడామె టెక్నాలజీ అడ్వాన్సుమెంటుకంటే, నా మంత్రశక్తికే ఎక్కువ సంతోషించినట్లు అర్థమై – నా చేతిలోని ఆ మంత్రశక్తి ఏమిటా అని కాస్త తీవ్రంగానే ఆలోచించాను.

బుర్రలో గడిచిన దృశ్యాలు నెమరుకి వచ్చేసరికి ఉన్నట్లుండి అసలు విషయం స్ఫురించింది.

ప్యాక్ చేసినప్పుడు వాచీ పని చెయ్యకుండా – కీ బటన్‌ని వెనక్కి లాగి ఉంచారు కంపెనీవాళ్లు. టైం అడ్జస్టు చేసేక, కొంచెం నొక్కి – తేదీ మార్చి, మరి కొంచెం నొక్కగానే వాచీ పని చెయ్యడం మొదలెట్టింది. శ్రీమతి ప్యాకెట్లో వాచీని యథాతథంగా చేతికి పెట్టుకున్నప్పుడు – మణికట్టు నాడి కదలికలకు స్పందించినప్పుడు మాత్రమే ముల్లు తిరుగుతున్నాయి. లేకపోతే ఆగిపోతున్నాయి. దాన్నే మేము టెక్నాలజీ అడ్వాన్స్‌మెంటు అనుకున్నాం. అలవాటుగా నేను కీ బటన్ కిందకి నొక్కితే – అది నా చేతి మంత్రమయింది.

ఈ రహస్యం బయటపడ్డాక – అంత మామూలు విషయం ఎందుకు స్ఫురించలేదని శ్రీమతి కొంచెం సిగ్గు పడింది.

''సైంటిస్టుని కదా, నేను ఇంకా ఎక్కువ సిగ్గుపడాలి'' అన్నాను.

తనని తాను తక్కువ చేసుకుందుకు సంకోచించదు కానీ, నన్ను నేను తక్కువ చేసుకుంటే – ఆమె బుద్ధి భలే వ్యాకోచిస్తుంది.

''న్యూటన్ అంత గొప్ప సైంటిస్టు – తన గది కిటికీలో రాకపోకలకని పెద్ద పిల్లికి పెద్ద కన్నం, చిన్న పిల్లికి చిన్న కన్నం చేసి ఉంచాడు'' అని విషయాన్ని తేల్చేసింది.

కానీ న్యూటన్ చూపిన రెండు కన్నాల ప్రతిభ వాచీలతో ఆగలేదు. కెమేరాకూ విస్తరించింది.

చాన్ ద్వారా వచ్చిన కోనికా కెమేరా ఏ ఇబ్బందులూ లేకుండా బాగా పని చేసేది. పాకెట్ సైజులో ఉండే ఆ కెమేరా వాడకానికి చాలా వీలుగా ఉండేది. బయట ఫొటోలు తీసుకుందుకు అది ఆటోమేటిక్ కెమేరా. ఇంట్లో తీసుకునే ఫొటోలకోసం 99 మార్కులకి రోలై కంపెనీది ఓ ఆటోమేటిక్ ఫ్లాష్ కొన్నాం. అది మార్కెట్లోకి కొత్తగా వచ్చింది. అది ఇంచుమించు కెమేరా అంత సైజూ, బరువూ ఉండేది. వారం పది రోజులు అది బాగానే పని చేసినా – ఒక రోజున అది తగిలించగానే కెమేరా పాడయింది. ఏమయిందా అని కోనికా ఇన్‌స్ట్రక్షన్ మాన్యూల్ తిరగేస్తే – ఆ

కెమేరాకు వాడకూడని ఫ్లాష్‌లు కొన్ని ఉన్నాయని స్పష్టంగా వ్రాసి ఉంది. వాటిలో మేము వాడుతున్న ఆటోమేటిక్ ఫ్లాష్ కూడా ఉంది. ఫ్లాష్ వాడేముందు ఆ మాన్యూల్ చూడాలన్న ఆలోచన రాకపోవడం – ఒక సైంటిస్టుగా నన్ను నేను క్షమించుకోలేను.

స్థానికంగా కెమేరా కొంటే సరిపోయేది. హాంగ్‌కాంగ్‌నుంచి తెప్పించిన కెమేరా ఇది. మరమ్మతుకి ఏంచెయ్యాలో తెలియక – చాన్‌కి ఉత్తరం వ్రాశాను. గతంలో బ్యాటరీలైటు ఉదంతం గుర్తుంచుకుని – ఈసారి నిజాయితీగా జరిగింది జరిగినట్లు ఆ ఉత్తరంలో తెలియబర్చాను.

చాన్ నుంచి వెంటనే బదులొచ్చింది. అలాంటి పొరపాటు మళ్లీ మళ్లీ జరక్కుండా చూసుకోమని హెచ్చరిస్తూ – కెమేరాని వెనక్కి పంపిస్తే ఉచితంగా మరమ్మతు చేసి పంపిస్తానన్నాడు. పోస్టల్ ఛార్జిలు మాత్రం మావి. ఏబ్రాసికి పనెక్కువ, పిసినారికి ఖర్చెక్కువ – అన్న సామెతని గుర్తు చేసుకుని – మరోసారి లెక్కలు వేసి – కెమేరా ఇంకా మాకు చౌకగానే వచ్చిందని సరిపెట్టుకున్నాం.

కోనికా కెమేరా ఆటోమేటిక్ కదా – అంటే కాంతి, ఫోకస్ వగైరాలు వాటికవే అడ్జస్టవుతాయి. అందుకు చొక్కా బొత్తాము పరిమాణపు బ్యాటరీ ఒకటి వాడాలి. అది ఐపోయినప్పుడల్లా మారుస్తుండాలి. ఇండియాలో అలాంటి బ్యాటరీలు దొరుకుతాయో దొరకవోనని నాలుగు కొని స్టాకుంచుకున్నాం.

ఆ తర్వాత బెర్లిన్లోనే స్పెషల్ ఆఫర్లో కారుచౌకగా వచ్చిందని రివ్యూ (రష్యన్ మేక్) ఆటోమేటిక్ కెమేరా ఒకటి కొన్నాం. ఇది కాస్త బరువెక్కువే కానీ – కొనడానికి ఒక్కటే కారణం. దీనికి బ్యాటరీలు మార్చాల్సిన అవసరం లేదు. ఉన్న బ్యాటరీ సోలార్‌ది.

చాన్ నుంచి మేము ఆర్డరిచ్చి తెప్పించిన మరో ఐటమ్ – పానసోనిక్ కంపెనీవారి రేడియో–గ్రామఫోన్–కాసెట్ రికార్డర్. బ్రీఫ్‌కేస్ కంటే చిన్నదిగా ఉండే ఈ పరికరం అప్పటి టెక్నాలజీ అడ్వాన్స్‌మెంటుకి ఓ మెచ్చుతునక.

షాపింగులో ఇలాంటి అనుభవాలు మరెన్నో ఉన్నప్పటికీ – వాటిని సందర్భానుసారంగా ప్రస్తావించవచ్చునన్న భావనతో – ఇప్పుడు అక్కడ మా రెసిడెన్స్ పెర్మిట్ గోడు వినిపిస్తాను.

పరిశుభ్రత అంటే అది మామూలు పరిశుభ్రత కాదు.

వాహనాలు లేనప్పుడు నడిరోడ్డు కూడా భోజనాల గది అంత శుభ్రంగా ఉండేది. ఆ రోడ్డు మధ్యలో బాసింపట్టేసుకుని కూర్చుని ముందో అరిటాకు వేసుకుని భోంచేయొచ్చు అనిపించేలా ఉండేది.

బుధ, శనివారాల్లో మా ఇంటిముందు ఏర్పడే సంతలు కూడా ఆ పరిశుభ్రతకి ఆటంకం కలిగించేవి కాదు.

ఆ సంతకు కూరలు, పళ్లు, పప్పుదినుసులు వగైరా వంటకి అవసరమైన పదార్థాలు పలెటూళ్లనుండి వచ్చేవి.

గ్రామస్థులు వాటిని కేరవాన్లలో తీసుకొచ్చేవారు.

ఆ కేరవాన్లు కదిలే ఇళ్లలాంటివి. స్నానం, వంట, పడకతో సహా అన్నింటికీ సదుపాయాలుంటాయి వాటిలో.

సరుకులు అమ్ముడుపోయేక గ్రామస్థులు కాసేపు సిటీలో సరదాగా గడిపి తిరిగి స్వగ్రామం చేరుకుంటారు.

ఈ సంతల్లో లభించే సరుకులు షాపుల్లో పొట్లాల్లో కట్టిన సరుకుల్లా కాక తాజాగా ఉంటాయి. ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చులు తక్కువ కాబట్టి – చౌకగా కూడా ఉంటాయి. ఇంకా షాపుల్లో దొరకని మసాలా దినుసులు కూడా ఇక్కడ దొరికేవి.

అందుకని ఈ సంతలు జనంతో బాగా రద్దీగా ఉండేవి.

జర్మనీలో మిర్చి వాడేవారు బాగా తక్కువ. అక్కడుండే భారతీయుల్లో కూడా ఉత్తరాదివారికి మిర్చి అట్టే అవసరపడదు. దక్షిణాది వారిలోనూ తెలుగువారు – వారిలోనూ కొన్ని జిల్లాలవారు మాత్రమే మిర్చికోసం తాపత్రయపడతారు. మరేమో షాపుల్లో ఎక్కువగా సిమ్లా మిర్చి దొరికేది. దాన్ని జర్మన్లో పాప్రికా అంటారు. అందులో కారముండదు సరికదా, రుచికి మామూలు కూరగాయలా ఉంటుంది. ఐనా దాన్నే

మిర్చికి ప్రత్యామ్నాయంగా వాడాల్సొచ్చేది. సంతల్లో అయితే మన మిర్చికి కాస్త దగ్గర్లో ఉండే 'పెప్పరోని' దొరికేది. మేము ఒకోసారి కేవలం పెప్పరోని కోసమే సంతకు వెళ్లేవాళ్లం.

మన కూరలు చాలావరకూ దొరికేవి. వంకాయల్ని ఔబర్‌గిన్నెన్ అనేవారు, బంగాళాదుంపల్ని కార్టోఫెల్న్ అనేవారు.

షాపుల్లో ఐతే కిలోకి ఒక మార్కుకి కాస్త అటూ ఇటూలో ఉండే బంగాళా దుంపలు – ఈ సంతలో 69 ఫెన్నిగ్సుకే దొరికేవి.

మేము బంగాళాదుంపలు ఎప్పుడూ ఒకతనివద్దే కొనేవాళ్లం. కారణం అతడికి ఓ చేయి లేదు.

తన మొండిచేతికి పొడవాటి పార ఒకటి కట్టి దానితో దుంపలు తూకమేసేవాడు. ఒంటిచేత్తో బస్తా విప్పి దుంపలు గుడారంలో పోసేవాడు.

అతడెంత చురుగ్గా ఉండేవాడంటే – ఒక చెయ్యి మొండిదన్న భావనే కలిగేది కాదు.

బాబు అతడి చేతినే కన్నార్పకుండా ఆశ్చర్యంగా చూసేవాడు.

అంగవైకల్యానికి కృంగిపోకుండా అదొక అత్యంత సాధారణ విషయమైనట్లు ప్రవర్తిస్తూ హుషారైన మామూలు మనుషుల్లాగే తనూ హుషారుగా ఉండే అతడి వ్యక్తిత్వం ఆదర్శమని మేము పిల్లలకి చెప్పేవాళ్లం.

అతణ్ణి ప్రత్యేకంగానూ, జాలిగానూ చూడకూడదని వాళ్లకి మరీ మరీ చెప్పేవాళ్లం.

ఐతే – మొండిచేతికి పార కట్టి మామూలు చెయ్యిలాగే అవలీలగా ఉపయోగించే అతగాడు కనబడగానే బాబు మాత్రం కన్నార్పడం మర్చిపోయేవాడు.

అంతమంది జనమున్నా, అమ్మేవన్నీ కూరగాయలూ ఆ తరహావీ ఐనా – సంత శుభ్రతకు మారుపేరులా ఉండేది.

జరుగుతున్నప్పుడు ఎంత శుభ్రంగా ఉండేదో, అంతా ఖాళీ చేసి వెళ్లిపోయేక కూడా ఆ ప్రదేశం అంత శుభ్రంగానూ ఉండేది.

ఇది మనం భారతీయులం గమనించి, అనుసరించాల్సిన – గొప్ప విశేషమని మేము అనుకునేవాళ్లం.

బయట తిరిగేటప్పుడు బాబుకి మరో ఇబ్బంది ఉండేది.

ఇండియాలో బయట బళ్ల దగ్గర బజ్జీలో, పానీపూరీలో తినడం అలవాటు. లేదా హోటలుకెళ్లి ఇడ్లీలో, దోశలో తినేవాళ్లం. ఇక్కడా అలాంటివి తినాలనుండేది వాడికి.

బయట ఎక్కువగా వుర్‌స్ట్ బళ్లుండేవి. అది మాంసమని చెప్పేక దానివైపు చూడ్డం మానేసేడు వాడు. ఐతే పలుచోట్ల పోమెస్ ఫ్రైట్స్ అమ్మే బళ్లు ఉండేవి. వాటిని ఫ్రెంచి ఫ్రైస్ అంటారని అప్పట్లో తెలియక – బంగాళా దుంపల వేపుడు అనేవాళ్లం మేము. అప్పటికప్పుడు మెషీన్లో బంగాళా దుంపల్ని సన్నని పొడవాటి ముక్కల్లా తరిగి, మరుగుతున్న నూనెలో వేయించి, ఓ పొట్లంలో పెట్టి ఇచ్చేవారు. నంజుకుందుకు సెన్ఫ్ సాసె (పసుపుపచ్చని ఆవపిండి) ఇచ్చేవారు. శ్రీమతికీ, పిల్లలకీ కూడా ఆ వేపుడు చాలా నచ్చేది. కానీ గుప్పెడు వేపుడు ముక్కల ఖరీదు ఒక మార్కు. 70 ఫెన్నిగ్సుకి కిలో బంగాళాదుంపలు వస్తున్నప్పుడు – కాసిని వేపుడు ముక్కలకి ఒక మార్కు ఏమిటని శ్రీమతి – అవి కొనడానికి ఒప్పుకునేది కాదు.

ప్రతి పైసకీ విలువున్న రోజులవి. జర్మనీలో ఉండగా మేము రెండు మూడుసార్లకు మించి వాటిని కొనలేదు.

కొన్ని హోటళ్లముందు బయట షామియానాలు వేసి ఫలహారాలు, పానీయాలు అందించేవారు. అవి మేము తినేవీ, తాగేవీ కాదు. పాపకి ఆ విషయం తెలిసేది కానీ, బాబుకి అర్థమయ్యేది కాదు. అక్కడికెళ్లి దోశ తిందామని ఏడ్చేవాడు. దొరకవంటే దు;ఖమొచ్చేసేది వాడికి. వాడి దృష్టి మళ్లించడానికి నేను ఇండియాకి వెళ్లేక హోటల్లో పెసరట్, దోశ తినడం గురించి ఊరించే మాటలు చెప్పేవాణ్ణి. అది వాడి మనసుకి

హత్తుకుపోవడంకోసం వరసకట్టి పాటలా పాడేవాణ్ణి. ఆ పాట వాడికి ఎంత నచ్చేదంటే – కాసేపటికే వాడూ నాతో గళం కలిపేవాడు. తర్వాత పాప కూడా మాతో కలిసేది. హాయిగా పాడుకుంటూ ఇల్లు చేరేవాళ్లం.

నాకు టేపు రికార్డరు మీద మహా మోజు. శ్రీమతి వచ్చేలోగానే ఒక కాసెట్ టేపు రికార్డరు, స్పూల్ టైపు స్టీరియో టేపు రికార్డరు – రెండూ గ్రుండిగ్ కంపెనీవే కొని ఉంచాను. వాళ్లు వచ్చీరాగానే వాళ్ల గొంతులు వాళ్లకి వినిపించడం ఆదో థ్రిల్.

మావాళ్లు వచ్చినప్పుడు కొన్నాళ్లు వాడుకోమని ఓంప్రకాష్ నాకో కెమేరా ఇచ్చాడు. అది కోనికా కంపెనీది. ఫొటోలు తియ్యడానికి మన నైపుణ్యంతో నిమిత్తం లేని ఆటోమేటిక్ లైటింగ్, ఫోకస్ ఏర్పాట్లు ఉన్నాయి. అందులో ఫొటోలు తీస్తే చాలా బాగా వచ్చాయి.

''ఇన్ని కొన్నారు. ఇలాంటి కెమేరా ఒకటి మనకీ ఎందుకు కొనలేదు?'' అంది శ్రీమతి.

ఐతే నేను కొనకపోవడానికో కారణముంది.

నాతో జర్మనీ వచ్చిన ఇండియన్సులో నటరాజన్‌కి ఫొటోగ్రఫీ మీద మహా ఆసక్తి. ఆతగాడు ఇండియానుంచి ఖరీదైన కెమేరా ఒకటి తెచ్చుకున్నాడు. దానికి స్పేర్సు కొనాలని అనేవాడు. ఆటోమేటిక్ కెమేరాల గురించి ఎవరైనా అన్నప్పుడు – ''కొంటే మాన్యువల్ టైపే కొనాలి. ఆటోమేటిక్ కెమేరాల ఫొటోల క్వాలిటీ అంతంతమాత్రం'' అనేవాడు. ఫొటోలకి సంబంధించి నాకేం తెలియదు కాబట్టి ఆ మాటలు బాగా వంటబట్టించుకున్నాను.

బెర్లిన్ వచ్చేక కిర్షనర్ ఐతే, ''ఫొటో తియ్యడం ఓ కళ. ఆ కళమీద ఆసక్తి ఉన్నవాళ్లకే స్వంత కెమేరా ఉండాలి. ఎలాగో అలా ఏదో ఒక ఫొటో తీసుకుని దాచుకోవాలనుకునేవాళ్లు ఎవరిచేతనైనా తీయించుకోవడమో, కెమేరా ఎరువు తెచ్చుకోవడమో చెయ్యాలి'' అనేవాడు.

ఇండియాలో మాకో డబ్బా కెమేరా ఉండేది. దాంతో తీసిన ఫొటోల్లో మనుషులు గుర్తు తెలిస్తే చాలు – మహా సంబరపడిపోయేవాళ్లం. స్వంతంగా కెమేరా కొనుక్కోవడం ఆ రోజుల్లో ఇండియాలో ఎంత పెద్ద లగ్జరీ అంటే – ఆర్థికంగా నాకంటే రెండు మెట్లు పైనే ఉన్న నా కొలీగ్సులో కొందరు – వాళ్ల అవసరానికి నా డబ్బా కెమేరాని ఎరువు తీసుకునేవారు.

ఆ పరిస్థితుల్లోంచి వచ్చి ఇక్కడ పడ్డాను. ఇక్కడ ప్రతివారి చేతిలోనూ కెమేరాయే.

మంచి ఫొటోగ్రాఫర్‌గా కిర్షనర్‌కి మంచి పేరుంది. అందువల్ల అతడి మాటలకి కొంచెం విలువిచ్చి – ఫొటోగ్రఫీని కళగా అభ్యసించాలనే అనుకున్నాను. కానీ నాకందుకు తీరుబడి దొరకడం లేదు.

ఫొటోగ్రఫీ గురించి కొంత అవగాహన వచ్చేక నా అభిరుచుల మేరకు కెమేరాను ఎంపిక చేసుకుని కొనుక్కోవాలనుకోవడం వల్ల – ఆ కొనుగోలుని వాయిదా వేస్తూ వచ్చాను.

''ఇక్కడ ఇంచుమించు ప్రతి రోజూ ఏదో కొత్త విశేషం ఎదురౌతోంది. అవన్నీ ఫొటోలు తీసుకుంటే మనకి రికార్డుంటుంది. ఎవరిదో కెమేరా ఎన్నాళ్లుంచుకుంటాం. మనకంటూ ఏదో ఒక కెమేరా ఉండాలి. డబ్బా కెమేరా ఫొటోలకే తృప్తి చెందినవాళ్లం. జర్మనీలో కొన్న ఫారిన్ కెమేరా ఏదైనా మన ప్రాణాలకి గొప్పే కదా!'' అంది శ్రీమతి.

ఆమె సౌమ్యంగా అంది కానీ – ''మన మోహాలకి ఫొటోలు ముఖ్యం కానీ, ఫొటోగ్రఫీ కళ కాదు'' అన్న ధ్వని ఉంది.

దాంతో కెమేరా కొనుగోలు మరి వాయిదా వెయ్యకూడదనిపించి ఓంప్రకాష్‌ని సలహా అడుగుతానన్నాను.

''అన్నింటికీ అతన్నే అడగాలా! మీరూ ఇక్కడ చాలా నెలలుగా ఉంటున్నారు. షాపులకి వెడితే ఎవర్నీ అడగక్కర్లేకుండా షో కేసుల్లో పరిచేసి ఉంటాయి కెమేరాలు. వాటి వివరాలు అక్కడే వ్రాసి ఉంటాయి. మనక్కావలసింది మనం కొనుక్కోలేమా?'' అంది శ్రీమతి.

అలాగందని కొన్ని షాపులు తిరిగి కెమేరాలు చూశాం కానీ – డిస్‌ప్లేలో ఇచ్చిన వివరాలు అర్థం చేసుకుందుకు మా పరిజ్ఞానం సరిపోలేదు. అక్కడే తచ్చాడుతూ ఒకటికి రెండుసార్లు మాలో మేము చర్చించుకుంటుంటే బిట్టేషోన్లు వచ్చేసేవారు. వాళ్లకి మా ఆంచనాలు చెప్పడానికి సరిపడ భాషాజ్ఞానం మాకు లేదు.

''ఇలాంటి విషయాల్లో ఓంప్రకాష్ సర్వజ్ఞుడు. మెహర్బానీకి పోవద్దు. అతడి సలహా తీసుకుందాం'' అన్నాను శ్రీమతితో.

''ఇందులో మెహర్బానీ ఏముంది? చిన్న కెమేరా మనంతట మనం కొనుక్కోలేమా అని అలా అన్నాను కానీ, అతడి సలహా మనకి నిషిద్ధమేం కాదు. ఇప్పటికే చాలా విషయాల్లో అతడి సలహాలు మనకి పనికొచ్చాయి. వాటికి ఇది ఇంకొకటి అనుకుందాం'' అంది శ్రీమతి.

గొప్పవాళ్లకి అలంకారం కావచ్చు. పేదవాళ్ల పెదవికి చేటు కావచ్చు. కానీ పేదా గొప్పా తేడా లేకుండా ప్రతి మనిషిలోనూ అహం ఉంటుంది. మనిషి జీవితం సుకరం కాకుండా పోవడానికి దాని ప్రయత్నం అది చేస్తూనే ఉంటుంది. దాన్నించి బయటపడ్డాన్నే వివేకం అంటారు.

నేను వివేకం పాటించి ఓంప్రకాష్‌ని కెమేరా కొనుగోలు గురించి సలహా అడిగాను.

అతగాడు వెంటనే, ''జర్మనీలో కెమేరాల ధర చాలా ఎక్కువ. హాంగ్‌కాంగ్‌నుంచి తెప్పించుకుంటే బాగా చౌక పడుతుంది. నా దగ్గర టిఎం చాన్ కేటలాగ్ ఒకటుంది. అదిస్తాను. అందులో ప్రతి వస్తువు వివరాలూ మనలాంటి మామూలు వాళ్లకి అర్థమయ్యేలా ఉంటాయి. నీకు నచ్చింది ఎంచుకో. ఆర్డరిచ్చేద్దాం'' అన్నాడు.

అతగాడిచ్చిన కేటలాగ్ చూసి నేనూ, శ్రీమతీ కూడా వెర్రెత్తిపోయాం. అందులో మాకు తెలియని వస్తువులు చాలా ఉన్నాయి. ఒక పేజీ చూస్తే రెండో పేజికి వెళ్లడం కష్టమయ్యేది.

అలా ఒకటి రెండు రోజులు గడిచేక, ''ఈ కేటలాగ్ మీద మనమేదో పరీక్ష వ్రాయబోతున్నట్లుంది మన ధోరణి. ముందు మన దృష్టిని కెమేరాలమీద సారిద్దాం'' అన్నాను.

ఇద్దరం కెమేరాల వివరాలు చూసి – మాకు అర్థమైన మేరకి మినోల్టా కెమేరా ఒకటి ఎంపిక చేసి తెగ మురిసిపోయాం. అది జర్మనీలో ఆరొందల మార్కులుంటే, హాంగ్‌కాంగ్‌లో మూడొందల మార్కుల లోపే పడుతోంది.

''మనకి డబ్బులు కలిసొచ్చాయి కాబట్టి – ఆటోమేటిక్ వాచీలు కూడా కొనుక్కుందామండీ'' అంది శ్రీమతి.

రోజుకి ఇరవైనాలుగు గంటలుంటే – నిద్రకో 7–8 గంటలు మినహాయించి – మిగతా సమయాన్ని నిముషాలతో సహా పనులకు కేటాయించే తత్వం చిన్నప్పట్నించీ నాకు అలవడింది. చేతికి గడియారం లేకపోయినా, మనసులో టైము అంచనా వేసుకుని మధ్యమధ్య ఏ గోడ గడియారాన్నో చూసుకుంటూ మసలడంతో – నాకు టైమ్ సెన్స్ బాగా అలవడింది. అప్పట్లో రేడియో సిలోన్‌లో వచ్చే వివిధ కార్యక్రమాలు ఒక్కటి కూడా మిస్సవకుండా వినడం అలాగే సాధ్యపడేది. ప్రతి బుధవారం ఎనిమిది గంటలకి వచ్చే బినాకా (తర్వాత సిబాకా అయింది) గీత్‌మాలా కార్యక్రమం విని పాటల రాంక్స్ పుస్తకంలో వ్రాసుకునేవాణ్ణి. దశాబ్దాల తరబడి ఆ వివరాలు ఒక్కసారి కూడా మిస్ కాలేదంటే అందుకు టైమ్ సెన్సే కారణం.

నాదంటూ సంపాదన వచ్చేక కేవలం నాకోసమని నేను చేసిన మొదటి పెద్ద పర్చేజ్ రిస్ట్‌వాచ్.

ఆ వాచికి 24 గంటలకోసారి కీ ఇస్తుండాలి. లేకపోతే ఆగిపోతుంది. కీ అవసరం లేకుండా ఎప్పటికీ ఆగిపోకుండా పనిచేసే ఆటోమేటిక్ వాచీలుండేవి కానీ, వాటి ఖరీదు మామూలు వాచీల ఖరీదుకి రెట్టింపుండేవి. అదీకాక ఆటోమేటిక్ వాచీలని ఫేవర్లుబా, సీకో వంటి పెద్ద కంపెనీలు మాత్రమే తయారు చేసేవి. ఆ బ్రాండువి మామూలు వాచీలే చాలా ఖరీదు.

ఆటోమేటిక్ వాచీ కొనుక్కోవాలన్నది అప్పట్లో నా కల. సమయపాలనలో, ఇతర వ్యాపకాల్లో శ్రీమతి నాకు సరిజోడు కావడంవల్ల తనకీ ఆటోమేటిక్ వాచీమీద మనసుండేది. జర్మనీ అవకాశం రాగానే – అక్కడ కొనుక్కోవాల్సిన వాటిలో ఈ ఆటోమేటిక్ వాచీలనీ అనుకున్నాం. కానీ ఎందుకో ఆ ఆలోచన తాత్కాలికంగా మరుగున పడింది.

షాపులు తిరుగుతున్నప్పుడు చాలాచోట్ల వాచీలు చూశాం. అక్కడ కీ అవసరం లేకుండా తిరిగే క్వార్ట్‌జ్ వాచీలు కొత్తగా వస్తున్నాయి. ఐతే అవి బ్యాటరీతో పని చేస్తాయి. నేననుకున్న ఆటోమేటిక్ వాచీలకు బ్యాటరీ అవసరం లేదు. బ్యాటరీ అదో అదనపు ఖర్చు, దండుగ అనుకుని క్వార్ట్‌జ్ వాచీల జోలికి వెళ్లలేదు. అది అప్పట్లో చాలామంది ఆలోచనావిధానం.

చాన్ కేటలాగులో ఇద్దరం చెరో వాచీ ఎంపిక చేసుకున్నాం. జర్మనీ ధరలతో పోల్చితే అవి కారుచౌక.

మా ఎంపిక అయ్యేక ఓంప్రకాష్‌కి చెప్పాను. అతగాడు వాచీల ఎంపికని తెగ మెచ్చుకుని, ''కెమేరా మినోల్టా ఎందుకు ఎంపిక చేశావ్? నా కెమేరా కోనికా వాడుతున్నావ్ కదా! అది నీకు నచ్చలేదా?'' అన్నాడు.

''నువ్వు నాకది రికమెండ్ చెయ్యకపోతే, నీకూ అది అంతగా నచ్చలేదేమో అనుకున్నాను'' అన్నాను.

''నేను చెప్పడమెందుకూ, కేటలాగ్ చూసి నువ్వే గ్రహిస్తావనుకున్నాను'' అంటూ తను కేటలాగ్ చూసి ఏయే కారణాలవల్ల కోనికాని ఎంపిక చేశాడో వివరించాడు. అప్పుడతడు నా మిత్రుడిలా కాక కోనికాకు సేల్స్ రిప్రజెంటేటివ్‌లా ధ్వనించాడు.

ఐదు నిముషాల్లో నా మొగ్గు పూర్తిగా కోనికావైపు మళ్లింది. ఆ సమయంలో మా పక్కనే ఉన్న గోపాలకృష్ణన్ కూడా తనూ వెంటనే ఓ కోనికా కెమేరాకు ఆర్డరస్తానన్నాడు.

వెంటనే కొటేషన్‌కోసం వ్రాశాం. రెండు కోనికా కెమెరాలకి కలిపి ఆర్డరిద్దామనుకున్నాం కానీ ఆర్డరు కొటేషన్ ప్రకారమే ఇవ్వాలిట. గోపాలకృష్ణన్‌కి వేరే, మాకు వేరే కొటేషన్లు వచ్చాయి. అందుకని మా ఆర్డర్లు వేరయ్యాయి.

చాన్ కంపెనీ మార్కులు తీసుకోదు. డాలర్లలో ఇవ్వాలి. కాబట్టి ఎక్స్‌చేంజిలో 384 మార్కుల్ని డాలర్లలోకి మార్చి డ్రాఫ్ట్ తీసి చాన్‌కి ఆర్డరు పంపాను.

డబ్బు మన చెయ్యి దాటిపోయింది. డబ్బు తీసుకున్నాక ఆ కంపెనీ కిమ్మనకుండా ఊరుకుంటే ఏంచెయ్యాలో తెలియదు. డబ్బు పంపిన రోజు మార్చి 17. ఆ రోజు మనసులో మొదలైన అనుమానం ఏప్రిల్ మాసం వచ్చేసరికి క్రమంగా పెనుభూతమైంది. కానీ ఏప్రిల్ 3న ట్సోల్ ఆమ్ట్ (కస్టమ్స్ ఆఫీస్) నుంచి – హాంగ్‌కాంగ్‌నుంచి పార్సెల్ ఒకటి వచ్చిందనీ, తీసుకెళ్లమనీ ఉత్తరమొకటి వచ్చింది. ఇక మాకు చెప్పలేనంత ఆనందం, థ్రిల్. వెంటనే వెళ్లాలనుకున్నాం కానీ, వాళ్లు మాతోపాటు కంపెనీ ఇచ్చిన బిల్లు కూడా తీసుకు రావాలన్నారు. కానీ బిల్లు మాకింకా పోస్టులో రాలేదు.

ఇవన్నీ కొత్త, వింత అనుభవాలు. వెంటనే వెళ్లి పార్సెల్ తెచ్చుకోవాలని తహతహగా ఉంది. అందుకని – నేను కస్టమ్స్ ఆఫీసుకి ఫోన్ చేసి పరిస్థితి చెప్పాను. వాళ్లు బిల్లు అక్కర్లేదనీ, కొటేషన్ ఉన్నా చాలనీ అనడంతో ఉత్సాహం పట్టలేకపోయాం.

సకుటుంబంగా కస్టమ్స్ ఆఫీసుకి వెళ్లాం కానీ – అక్కడ వాళ్లు మాచేత ఇంపోర్ట్ డ్యూటీగా 73 మార్కులు కట్టించుకోవడం ఉసూరుమనిపించింది. అప్పటికప్పుడు లెక్కలు వేసి, ఆ కొనుగోలులో ఇంకా లాభమే తప్ప నష్టం లేదని గ్రహించి సరిపెట్టుకున్నాం.

ఇంటికెళ్లేదాకా ఉండబట్టలేక చాలా అవస్థపడ్డాం.

ఇంట్లో పార్సెల్ విప్పి – ముందు కెమేరాను తీసాం. అప్పటికే అలవాటైన కెమేరా కాబట్టి – క్షణాలమీద చెక్ చెయ్యగలిగాం.

అప్పుడు వాచీలు తీశాం. నా వాచీలో ప్రత్యేకత లేదు కానీ, శ్రీమతి వాచీ మాత్రం బంగారు పూత ఉన్న గొలుసుతో చక్కని ఆభరణంలా ఎంతో బాగుంది.

వెంటనే వాచి బిళ్లకి పక్కనున్న కీ బటన్ సాయంతో – తేదీ, టైం అడ్జస్టు చేసి చేతికి పెట్టుకున్నాను.

''నాకు టైం ముఖ్యంకాదు. వాళ్లు ప్యాకింగ్‌లో ఏ టైముంచారో అదే ఉండనివ్వండి'' అంటూ తనూ చేతికి వాచీ పెట్టుకుంది శ్రీమతి.

కాసేపయ్యేక చూస్తే – నా వాచీ మామూలుగానే తిరుగుతోంది కానీ, శ్రీమతి వాచీ ఇలా తిరిగి అలా ఆగిపోతోంది. కాసేపు తంటాలు పడ్డాక శ్రీమతి వాచీ ముళ్లు ఆగకుండా తిరగడానికి ఓ ఉపాయం కనిపెట్టింది. వాచి బిళ్లని మణికట్టుమీద – సరిగ్గా నాడి కొట్టుకునే చోట ఉంచితే ముళ్లు తిరుగుతున్నాయి.

ఆమె ఎంతో అబ్బురపడి, ''వీళ్ల టెక్నాలజీ అడ్వాన్స్‌మెంట్ చూడండి. నాడి స్పందనలకు మాత్రమే వాచీ ఆటోమేటిక్‌గా పని చేస్తోంది. కొంచెం పక్కకు కదిలినా సరే, ఆగిపోతోంది'' అంది.

అది విని నేను కంగారు పడ్డాను, ''చేతికి పెట్టుకునే వాచిని అంత కరెక్టుగా నాడిమీద ఎలా పెట్టగలం? పెట్టినా పక్కకి కదలకుండా ఎలా ఆపగలం? చీటికీ మాటికీ వాచి ఆగిపోతుంటే అదుండీ ప్రయోజనమేమిటి?'' అన్నాను.

''చెప్పానుగా, నాకు టైం ముఖ్యంకాదని! ఐనా టైముదేముందీ, పక్కనుంటే మీరు చెబుతారు.మీరు లేనప్పుడు వాచీ ఉన్నవాళ్లని ఎవర్నడిగినా చెబుతారు? ఈ వాచీ చూడండి, బ్రేస్‌లెట్‌కంటే బాగుంది. నాడి తగిలినప్పుడల్లా బాగానే తిరుగుతోంది కదా! కొన్నాళ్లు ప్రాక్టీస్ చేస్తే – అది ఎప్పుడూ నాడిమీదనే ఉండేలా చూడ్డం కష్టమేం కాదు'' అంది శ్రీమతి.

వాచి ఆగకుండా దానంతటదే తిరగాలంటే – మణికట్టుమీద నాడికి తగిలేలా పెట్టుకుని, అటూ ఇటూ కదలిపోకుండా జాగ్రత్తగా ఉండేలా ప్రాక్టీస్ చెయ్యాలంటే – అది టెక్నాలజీ అడ్వాన్స్‌మెంట్ కాదనీ, ఇందులో ఏదో తిరకాసుందనీ నాకు అనిపించింది. అలా అనుకుందుకు నా కారణం నాకుంది. మరి నా వాచీ మణికట్టు నాడికి తగలకపోయినా ఆగకుండా నడుస్తోంది. శ్రీమతి ఊహ నిజమైతే – నా వాచీకి టెక్నాలజీ అడ్వాన్సుమెంట్ లేదనే కదా! అది నేనొప్పుకోను.

ఆ మాటే అంటే, ''మగాళ్ల నాడి కాస్త లావయుంటుంది. వాచీ ఎక్కడ పెట్టినా పని చేస్తుంది. అదీకాక మీకు తెలియకుండానే సులువు పట్టేశారని కూడా నా అనుమానం. నాకూ ఇప్పుడిప్పుడే సులువు తెలుస్తోంది. మొదటిసారి రెండు నిముషాలు తిరిగింది. రెండోసారి నాలుగు నిముషాలు తిరిగింది. మూడోసారి పది నిముషాలు తిరిగింది. ఓసారి కరెక్ట్ టైం పెట్టివ్వండి. ఈసారి కనీసం అరగంటదాకా ఆగదని నా నమ్మకం'' అంది శ్రీమతి.

ఈ లాజిక్ నాకు అందలేదు. కానీ ఏం జరుగుతుందోనన్న కుతూహలంతో – ఆమె వాచీ తీసుకున్నాను. కీ బటన్‌తో తేదీ, టైము అడ్జస్టు చేసి అలవాటు ప్రకారం పక్కనున్న బటన్ వెనక్కి నొక్కి – శ్రీమతికి ఇచ్చాను.

తర్వాత మా పనుల్లో మేం పడిపోయాం. సుమారు గంట గడిచేక శ్రీమతి నన్ను టైమెంతయిందని అడిగింది. చెప్పగానే తన వాచీ చూసుకుని, ''అరే, నా టైమూ అంతే అయింది. అంటే గంటయినా వాచీ ఆగలేదు. అంటే నాకు సులువు తెలిసిపోయింది'' అంది ఉత్సాహంగా.

సాంద్రతను కనిపెట్టిన ఆర్కిమెడీస్, 'యురేకా'లా ధ్వనించాయా మాటలు.

ఒక గంటేమిటి – మరో గంట గడిచినా ఆ వాచీ అలా ఆగకుండా తిరుగుతూనే ఉంది. చేతినుంచి తీసినా కూడా తిరుగుతూనే ఉంది.

''మీ చేతిలో ఏదో మంత్రముందండీ – మీరు మీ వాచీకి టైం పెట్టుకున్నారు. అది ఆగకుండా తిరిగింది. నా వాచీకి టైం పెట్టారు. అదీ ఆగకుండా తిరుగుతోంది'' అని శ్రీమతి నామీద పొగడ్తల వర్షం కురిపించింది.

అప్పుడామె టెక్నాలజీ అడ్వాన్సుమెంటుకంటే, నా మంత్రశక్తికే ఎక్కువ సంతోషించినట్లు అర్థమై – నా చేతిలోని ఆ మంత్రశక్తి ఏమిటా అని కాస్త తీవ్రంగానే ఆలోచించాను.

బుర్రలో గడిచిన దృశ్యాలు నెమరుకి వచ్చేసరికి ఉన్నట్లుండి అసలు విషయం స్ఫురించింది.

ప్యాక్ చేసినప్పుడు వాచీ పని చెయ్యకుండా – కీ బటన్‌ని వెనక్కి లాగి ఉంచారు కంపెనీవాళ్లు. టైం అడ్జస్టు చేసేక, కొంచెం నొక్కి – తేదీ మార్చి, మరి కొంచెం నొక్కగానే వాచీ పని చెయ్యడం మొదలెట్టింది. శ్రీమతి ప్యాకెట్లో వాచీని యథాతథంగా చేతికి పెట్టుకున్నప్పుడు – మణికట్టు నాడి కదలికలకు స్పందించినప్పుడు మాత్రమే ముళ్లు తిరుగుతున్నాయి. లేకపోతే ఆగిపోతున్నాయి. దాన్నే మేము టెక్నాలజీ అడ్వాన్స్‌మెంటు అనుకున్నాం. అలవాటుగా నేను కీ బటన్ కిందకి నొక్కితే – అది నా చేతి మంత్రమయింది.

ఈ రహస్యం బయటపడ్డాక – అంత మామూలు విషయం ఎందుకు స్ఫురించలేదని శ్రీమతి కొంచెం సిగ్గు పడింది.

''సైంటిస్టుని కదా, నేను ఇంకా ఎక్కువ సిగ్గుపడాలి'' అన్నాను.

తనని తాను తక్కువ చేసుకుందుకు సంకోచించదు కానీ, నన్ను నేను తక్కువ చేసుకుంటే – ఆమె బుద్ధి భలే వ్యాకోచిస్తుంది.

''న్యూటన్ అంత గొప్ప సైంటిస్టు – తన గది కిటికీలో రాకపోకలకని పెద్ద పిల్లికి పెద్ద కన్నం, చిన్న పిల్లికి చిన్న కన్నం చేసి ఉంచాడు'' అని విషయాన్ని తేల్చేసింది.

కానీ న్యూటన్ చూపిన రెండు కన్నాల ప్రతిభ వాచీలతో ఆగలేదు. కెమేరాకూ విస్తరించింది.

చాన్ ద్వారా వచ్చిన కోనికా కెమేరా ఏ ఇబ్బందులూ లేకుండా బాగా పని చేసేది. పాకెట్ సైజులో ఉండే ఆ కెమేరా వాడకానికి చాలా వీలుగా ఉండేది. బయట ఫొటోలు తీసుకుందుకు అది ఆటోమేటిక్ కెమేరా. ఇంట్లో తీసుకునే ఫొటోలకోసం 99 మార్కులకి రోలై కంపెనీది ఓ ఆటోమేటిక్ ఫ్లాష్ కొన్నాం. అది మార్కెట్లోకి కొత్తగా వచ్చింది. అది ఇంచుమించు కెమేరా అంత సైజూ, బరువూ ఉండేది. వారం పది రోజులు అది బాగానే పని చేసినా – ఒక రోజున అది తగిలించగానే కెమేరా పాడయింది. ఏమయిందా అని కోనికా ఇన్‌స్ట్రక్షన్ మాన్యూల్ తిరగేస్తే – ఆ కెమేరాకు వాడకూడని ఫ్లాష్‌లు కొన్ని ఉన్నాయని స్పష్టంగా వ్రాసి ఉంది. వాటిలో మేము వాడుతున్న ఆటోమేటిక్ ఫ్లాష్ కూడా ఉంది. ఫ్లాష్ వాడేముందు ఆ మాన్యూల్ చూడాలన్న ఆలోచన రాకపోవడం – ఒక సైంటిస్టుగా నన్ను నేను క్షమించుకోలేను.

స్థానికంగా కెమేరా కొంటే సరిపోయేది. హాంగ్‌కాంగ్‌నుంచి తెప్పించిన కెమేరా ఇది. మరమ్మతుకి ఏంచెయ్యాలో తెలియక – చాన్‌కి ఉత్తరం వ్రాశాను. గతంలో బ్యాటరీలైటు ఉదంతం గుర్తుంచుకుని – ఈసారి నిజాయితీగా జరిగింది జరిగినట్లు ఆ ఉత్తరంలో తెలియబర్చాను.

చాన్ నుంచి వెంటనే బదులొచ్చింది. అలాంటి పొరపాటు మళ్లీ మళ్లీ జరక్కుండా చూసుకోమని హెచ్చరిస్తూ – కెమేరాని వెనక్కి పంపిస్తే ఉచితంగా మరమ్మతు చేసి పంపిస్తానన్నాడు. పోస్టల్ ఛార్జిలు మాత్రం మావి. ఏబ్రాసికి పనెక్కువ, పిసినారికి ఖర్చెక్కువ – అన్న సామెతని గుర్తు చేసుకుని – మరోసారి లెక్కలు వేసి – కెమేరా ఇంకా మాకు చౌకగానే వచ్చిందని సరిపెట్టుకున్నాం.

కోనికా కెమేరా ఆటోమేటిక్ కదా – అంటే కాంతి, ఫోకస్ వగైరాలు వాటికవే అడ్జస్టవుతాయి. అందుకు చొక్కా బొత్తాము పరిమాణపు బ్యాటరీ ఒకటి వాడాలి. అది ఐపోయినప్పుడల్లా మారుస్తుండాలి. ఇండియాలో అలాంటి బ్యాటరీలు దొరుకుతాయో దొరకవోనని నాలుగు కొని స్టాకుంచుకున్నాం.

ఆ తర్వాత బెర్లిన్లోనే స్పెషల్ ఆఫర్లో కారుచౌకగా వచ్చిందని రివ్యూ (రష్యన్ మేక్) ఆటోమేటిక్ కెమేరా ఒకటి కొన్నాం. ఇది కాస్త బరువెక్కువే కానీ – కొనడానికి ఒక్కటే కారణం. దీనికి బ్యాటరీలు మార్చాల్సిన అవసరం లేదు. ఉన్న బ్యాటరీ సోలార్‌ది.

చాన్ నుంచి మేము ఆర్డరిచ్చి తెప్పించిన మరో ఐటమ్ – పానసోనిక్ కంపెనీవారి రేడియో–గ్రామఫోన్–కాసెట్ రికార్డర్. బ్రీఫ్‌కేస్ కంటే చిన్నదిగా ఉండే ఈ పరికరం అప్పటి టెక్నాలజీ అడ్వాన్స్‌మెంటుకి ఓ మెచ్చుతునక.

షాపింగులో ఇలాంటి అనుభవాలు మరెన్నో ఉన్నప్పటికీ – వాటిని సందర్భానుసారంగా ప్రస్తావించవచ్చునన్న భావనతో – ఇప్పుడు అక్కడ మా రెసిడెన్స్ పెర్మిట్ గోడు వినిపిస్తాను.

***(కొనసాగింపు వచ్చేనెలలో)***

Post your comments